News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :154 | ఖమ్మం | శనివారం, జూలై 19, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## దారులే.. ఏరులై

హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం..



### భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం

- ప్రధాన ప్రాంతాల్లో వాటర్ ల్యాగింగ్ రంగంలోకి దిగిన జీహెచ్ఎంసీ, హైడ్రా
- టవర్ల కింద ఉండొద్దంటూ హైడ్రా నుంచి అలర్ట్ మెసేజ్ లు



- హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం..
- పొంగిపొర్లిన వాగులు.. నాలాలు
- రాజధానిలో స్తంభించిన ట్రాఫిక్
- అత్యధికంగా సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో 12.9 సెం.మీ.
- సికింద్రాబాద్ పికెట్‌లో 11.5 సెం.మీ.
- గోడ కూలి మహిళ దుర్మరణం

వివరాలు 2లో..

## కేసీఆర్.. గుండెల మీద రాసుకో
# పదేళ్లు నేనే సీఎం..



- ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందన్న రేవంత్ రెడ్డి
- ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేశారన్న ముఖ్యమంత్రి
- పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శ
- కేసీఆర్‌కు మద్దతివ్వడానికి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలన్న రేవంత్ రెడ్డి

- పదేళ్లలో కేసీఆర్ కట్టలేదు.. ఇప్పుడు మీరు అడ్డుపడడం న్యాయమా?
- రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేసి ఉదారత ప్రదర్శించండి
- ఏపీ సీఎం చంద్రబాబుకు.. సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- విజ్ఞప్తులను వినకపోతే పోరాటానికి తానే నాయకత్వం వహిస్తానని వెల్లడి
- 2034 వరకు పాలమూరు బిడ్డే ముఖ్యమంత్రిగా ఉంటాడని ధీమా
- జటప్రోలులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన

మరో పదేళ్లు నేనే సీఎం. ఇదేనామాట. చంద్రశేఖర్ రావు డెయిరీలో కాదు.. గుండెల మీద రాసుకో. నీ కొడుకు గుండెల మీద రాయి అని రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. 2034 వరకూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వమయినా పదేళ్ల పాటు అధికారంలో ఉందన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. 1995 నుంచి 2004 వరకూ చంద్రబాబు, 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ అదికారంలో ఉందని, అలాగే



## ప్రభుత్వ పాఠశాలల ముందు 'ప్రవేశాలు లేవు' బోర్డులు రావాలి

- నాణ్యమైన విద్య అందిస్తున్నామని తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించాలి: లోకేశ్
- పెనమలూరు జడ్పీ హెచ్ఎం దుర్గాభవానిని సన్మానించిన మంత్రి

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం ద్వారా ప్రవేశాలు పెంచ డమే తమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కృష్ణా జిల్లా పెనమలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అద్భుత ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయురాలు యల మంచిలి దుర్గాభవానిని 'షైనింగ్ టీచర్' పేరుతో ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మా లక్ష్యం ఒక్కటే! వచ్చే




నాలుగేళ్లల్లో ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గాలి. ప్రభుత్వ బడుల్లో పెరగాలి. ప్రభుత్వ పాఠశాలల ముందు 'ప్రవేశాలు లేవు'

వివరాలు 2లో..

## ఏపీకి మరో మూడ్రోజులు భారీ వర్ష సూచన

- రాష్ట్రంలో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు
- ఏపీఎస్డీఎంఏ అలర్ట్
- పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

వివరాలు 2లో..



రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

## టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత



- కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఫిష్ వెంకట్
- రెండు కిడ్నీలు ఫెయిల్యూర్
- హైదరాబాదులో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స
- పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచిన నటుడు

వివరాలు 2లో..

## నేను మంచివాడిని కాదు.. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం!

- బీఆర్ఎస్ వారిని వేధిస్తున్న వారికి కేటీఆర్ హెచ్చరిక
- వేధించే వారి పేరును రాసి పెట్టుకోవాలని పార్టీ నాయకులకు సూచన
- కేసీఆర్ చెప్పినా వినేది లేదన్న కేటీఆర్



"బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను వేధిస్తున్న ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోండి. నేను మంచివాడిని కాను. మేం తిరిగి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ చెప్పినా వినేది లేదు. వేధించే ప్రతి ఒక్కరి పేరును మా నాయకులు రాసి పెట్టుకోవాలి. అందరి పేర్లను రాసి పెట్టుకొని అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఇటీవల మల్కాజ్‌గిరిలో

వివరాలు 2లో..

## కేంద్రం చొరవతోనే జల వివాదాలపై కమిటీ

- తెలంగాణ హక్కుల విషయంలో భాజపా వెనకడుగు వేయదు
- తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలనూ పరిగణనలోకి తీసుకుంటుంది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి భరోసా

కేంద్రం చొరవ తీసుకోవడం వల్లే ఏపీ తలపెట్టిన బనకచర్లతో పాటు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదాల పరిష్కారానికి నిపుణులతో ఒక కమిటీ వేసుకొనే విషయమై ఏకాభిప్రాయం వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో

వివరాలు 2లో..



## వర్షంలో తన గొడుగు తానే పట్టుకుని వెళ్లిన సీఎం చంద్రబాబు



- ఉండవల్లిలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం
- గొడుగు వేసుకుని సమావేశానికి వెళ్లిన సీఎం చంద్రబాబు
- ఫొటోలను పంచుకున్న టీడీపీ

వివరాలు 2లో..

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో రాజీ పడవద్దని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, ఆ మేరకు ఇప్పటికే మెస్‌ఛార్జీలు

వివరాలు 2లో..



# కేసీఆర్.. గుండెల మీద రాసుకో పదేళ్లు నేనే సీఎం..

- మొదటి పేజీ తరువాయి

2024 నుంచి 2023 వరకూ బీఆర్ఎస్ కు ప్రజలు పట్టం కట్టారని, అలాగే ఇప్పుడు కూడా కాంగ్రెస్ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని చెప్పారు.

**పదేళ్ల కాలంలో...**

కేసీఆర్ తన పదేళ్ల కాలంలో తెలంగాణకు అన్యాయం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాలను ఏపీకి దోచి పెట్టారన్న రేవంత్ రెడ్డి ఏపీ వాళ్లు నీళ్లు తీసుకెళుతున్నా పట్టీపట్టన్నట్లు వ్యవహరించిన కేసీఆర్ తన గురించి మాట్లాడమేంటని ప్రశ్నించారు. దమ్ముంటే గోదావరి, కృష్ణా నదులపై తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చ జరిపేందుకు అసెంబ్లీకి రావాలని కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఈ పాలమూరు బిడ్డ మరో పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని, ఫామ్ హౌస్ లో కూర్చుని తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కుమిలి కుమిలి ఏడవాలన్నారు. పదేళ్లు అధికారం ఇస్తే నీ ఇంట్లో వాళ్లకు కొలువులు ఇచ్చుకున్నావుకానీ, నిరుద్యోగ యువతను పట్టించుకోలేదని విమర్శించారు.

**హామీలు అమలు చేస్తాం...**

తాము అధికారంలోకి వచ్చిన యువతకు ఉద్యోగాలు ఇవ్వడం కోసం వరసగా నోటిఫికేషన్లు ఇస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిపది నెలల కాకముందు నుంచే పదవి నుంచి దిగిపోవాలంటూ లేస్తున్న వారికి ఒకే సమాధానం చెబుతున్నానని, తనను అడ్డుకునే కొద్దీ ఇంకాపైకిలేస్తానే తప్ప కిందపడనని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శాపనార్థాలు పెడితే పదవులు ఊడవన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలు పాలించమని తమకు అధికారం ఇచ్చారని, ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఇచ్చిన హామీలలో చాలా వరకూ పూర్తి చేశామని, ఇంకా మిగిలిపోయిన వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు.

**పదేళ్లు అధికారంలో ఉన్నా ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయని కేసీఆర్**

"మా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే కేసీఆర్‌కు దుఃఖమెందుకు వస్తుందో తెలియడం లేదు. వాళ్ల పాలనలో జరగని అభివృద్ధి మేము చేస్తుంటే దుఃఖం వస్తోందా? లేకపోతే వెనకబడిన పాలమూరు బిడ్డ పాలన చేస్తుంటే దుఃఖమొస్తోందా? 2009లో కేసీఆర్‌ను కరీంనగర్ ప్రజలు ఓడగొట్టేందుకు నిర్ణయించుకోగా.. ఆయన పాలమూరు నుంచి పోటీ చేస్తే ఇక్కడి వారు గెలిపించి పార్లమెంటుకు పంపించినా ఏమీ చేయలేదు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు జీవో నంబరు 98 అమలు చేసి న్యాయం చేస్తానని నమ్మించి మోసం చేశారు. మీ(కేసీఆర్) కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. గొర్రెలు, చేపల పథకాలను పెట్టి పేదలను ఎదగకుండా చేశారు. మేము అదే బీసీ వర్గాలకు చెందిన వారిని మంత్రిని, ఎమ్మెల్యేలను చేశాం. అంతర్జాతీయ స్థాయిలో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసి నిరుపేదలను ఐఏఎస్, ఐపీఎస్‌లు చేయాలనే ఆలోచన చేస్తున్నాం. ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగ, ఉపకులాలలకు దామాషా పద్ధతిలో ఉద్యోగాలు వచ్చేలా చేశాం. ఇలాంటివి చూడలేక దుఃఖం వస్తోందా? ఈ 2034 వరకు పాలమూరు బిడ్డే సీఎంగా ఉంటాడు.

జటప్రోలులో ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో పర్ణికారెడ్డి, యోగితారాణా, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వీర్లపల్లి శంకర్, డా.వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాడు వరి వేస్తే ఉరి అన్నారు..**

నాడు వరి వేస్తే ఉరి అన్నారు.. అదే వరికి నేడు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. తెలంగాణ రైతులు 2.25 కోట్ల టన్నుల ధాన్యం పండించారు. 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. కేసీఆర్ చేసిన రుణమాఫీ నాలుగు విడతలుగా చేసినా అది వడ్డీకే పోయింది. తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతు భరోసాగా ఇచ్చాం.

**మహిళలకు అండగా..**

కేసీఆర్, కేటీఆర్‌లు సెల్ఫీలు దిగి, సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారు. సోలార్ లాంటి ప్రాజెక్టులను అంబానీ, అదానీలకు కట్టబెట్టారు. మా ప్రభుత్వం వచ్చాక మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సోలార్ యూనిట్లను మహిళలకు కేటాయించాం. ఆర్టీసీతో ఒప్పందం కుదిర్చి వెయ్యి బస్సులకు యజమానులను చేశాం. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. శిల్పారామం పక్కన 150 స్టాళ్లు ఏర్పాటు చేయించాం. 118 దేశాల ప్రపంచ సుందరీమణులు వాటిని చూసి అబ్బురపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం.

బహిరంగ సభకు హాజరైన మహిళలు

**కేసీఆర్ ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి రావాలి**

యువతకు ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు కల్పించాం. మా రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేనాటికి లక్ష ఉద్యోగాలు కల్పిస్తాం. విదేశాలకు వెళ్లి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. లక్ష ఉద్యోగాలు కల్పించాం. పాలమూరు అభివృద్ధి ఆగదు.. కేసీఆర్ ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి రావాలి, మేము చేసే మంచి పనుల గురించి వినాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, మేఘారెడ్డి, అనిరుధ్‌రెడ్డి, పర్ణికారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా,సెర్ప్ సీఈవో దివ్య, కలెక్టర్ బదావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దారులే.. ఏరులై

రాష్ట్రవ్యాప్తంగా వానలు దంచికొట్టాయి. ప్రధానంగా మధ్య తెలంగాణ జిల్లాలు అతలాకుతలమయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ప్రారంభమైన వర్షం రాత్రి వరకు కురుస్తూనే ఉంది. ప్రధానంగా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఈ ఏడాదిలో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోనే అత్యధికంగా సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో 12.9 సెంటీమీటర్లు కురిసింది. సికింద్రాబాద్ పరిధి మారేడుపల్లిలోని పికెట్ ప్రాంతంలో 11.5 సెం.మీ నమోదైంది. ఇంకా మేడ్చల్- మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, జనగామ, పెద్దపల్లి, మెదక్, యాదాద్రి, సిద్దిపేట, నిర్మల్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వాగులు, వంకలు, నాలాలు ఉప్పొంగాయి. ప్రధానంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కురిసిన వర్షానికి జనం విలవిల్లాడారు. సాయంత్రం కార్యాలయాల నుంచి ఇళ్లకు బయలుదేరిన వారు రోడ్లపైనే నిలిచిపోయారు. పాఠశాలల వాహనాలు రోడ్లపైకి రావడంతో కూకట్‌పల్లి నుంచి ఎంజీబీఎస్ ప్రధాన రహదారి, ఉప్పల్ నుంచి బేగంపేట, రామంతాపూర్ నుంచి చాదర్‌ఘాట్, ఎల్బీనగర్ మార్గాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు ప్రధాన రహదారులు వాగుల్లా మారాయి. పెద్దఎత్తున జనం మెట్రో రైల్లో ప్రయాణించారు. నాలాలు పొంగిపొర్లడంతో లోతట్టు ప్రాంతాల్లో జనజీవనం స్తంభించింది. జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. హైడ్రా సిబ్బంది బాధితులను పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆదిభట్ల ఠాణా పరిధిలోని నాదర్‌గుల్‌లో గోడ కూలి నల్గొండ జిల్లా నాయకులతండాకు చెందిన లక్ష్మి(35) మృతిచెందారు.

**నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం నుంచి మంగళవారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఈదురు గాలులు కూడా వీస్తాయని పేర్కొంది. దక్షిణ కోస్తా.., దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. 19, 20 తేదీలు: సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్.

20, 21 తేదీలు: పై జిల్లాలతో పాటు ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, వనపర్తి, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, ఖమ్మం, జయశంకర్ జిల్లాల్లో వానలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది.

**వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అధికారులకు సీఎం ఆదేశాలు**

హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీసు, ఎస్డీఆర్‌ఎఫ్, హైడ్రా బృందాలు, ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత

తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ హాస్యనటుడు, చిన్న విలన్ పాత్రలతో గుర్తింపు పొందిన ఫిష్ వెంకట్ (వెంకట్ రాజ్) అనారోగ్యంతో కన్నుమూశారు. నేడు (జులై 18) హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఫిష్ వెంకట్ వయసు 53 సంవత్సరాలు. గత కొంతకాలంగా ఆయన రెండు కిడ్నీలు పాడవడంతో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. డయాలసిస్ చేయించుకుంటూ చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి ఇటీవల విషమించడంతో వెంటిలేటర్‌పై ఉంచారు. అయినప్పటికీ, వైద్యుల ప్రయత్నాలు ఫలించలేదు. ఫిష్ వెంకట్ తెలంగాణ యాసలో మాట్లాడే ప్రత్యేక శైలి, కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన ఆయన 2000వ దశకంలో 'ఖుషి'సినిమాతో తెలుగు సినీ రంగంలోకి అడుగుపెట్టారు. ఆది, బన్నీ, అదుర్స్, గబ్బర్ సింగ్, డీజే టిల్లు వంటి ఎన్నో చిత్రాల్లో ఆయన నటన ప్రేక్షకులను అలరించింది. కామెడీ పాత్రలతో పాటు, విలన్ పాత్రల్లోనూ తనదైన ముద్ర వేశారు. ఆయన కొంతకాలం కిందట నటించిన 'స్లమ్ డాగ్ హస్బెండ్', 'నరకాసుర', 'కాఫీ విత్ ఎ కిల్లర్' కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి.గత తొమ్మిది నెలలుగా కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్న ఫిష్ వెంకట్‌కు కిడ్నీ మార్పిడి అవసరమని వైద్యులు తెలిపారు. ఈ ఆపరేషన్‌కు సుమారు రూ. 50 లక్షల ఖర్చు అవుతుందని, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం సహాయం కోరినట్లు ఆయన కుమార్తె స్రవంతి వెల్లడించారు. కొందరు ఆర్థిక సహాయం అందించినప్పటికీ, తగిన కిడ్నీ దాత కనిపించకపోవడం ప్రధాన సమస్యగా మారినట్లు వార్తలు వచ్చాయి.ఫిష్ వెంకట్ భార్య సువర్ణ, కుమార్తె స్రవంతితో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. ఆయన మరణంతో తెలుగు సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అభిమానులు, సినీ ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పిస్తూ, సోషల్ మీడియా వేదికలపై సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# కేంద్రం చొరవతోనే జల వివాదాలపై కమిటీ

- మొదటి పేజీ తరువాయి

ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ హక్కుల విషయంలో భాజపా ఎట్టి పరిస్థితుల్లో వెనకడుగు వేయదని, అదే సమయంలో తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకుంటుందని స్పష్టం చేశారు. "కేంద్రం నిర్వహించిన సమావేశంపై భారత రాష్ట్ర సమితి నాయకులు అనేక రకాల విమర్శలు చేస్తున్నారు. సమావేశం ఎలా పెడతారని అంటున్నారు. బనకచర్లపై ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాయడం వల్లే కేంద్రం చొరవ చూపింది. నేను స్వయంగా వెళ్లి ప్రధానిని, జలశక్తి మంత్రిని కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని కోరా. ఈ క్రమంలో ఇద్దరు సీఎంలను కేంద్రం ఆహ్వానించి సమావేశం ఏర్పాటు చేసింది. జల వివాదాలను పరిష్కరించుకునేందుకు ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు, అధికారులతో ఒక కమిటీని వేసుకోవాలనే విషయమై సమావేశంలో ఏకాభిప్రాయం వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఈ రకంగా సహకారం అందించింది తప్పితే తెలంగాణకో, ఆంధ్రాకో అనుకూలంగా తీర్పునివ్వడానికి సీఎంలను పిలవలేదు.

**అబద్ధాలు మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి**

రేవంత్‌రెడ్డి ఉదయం లేస్తే కిషన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఏం చేశారు.. మోదీ ఏం ఇచ్చారు... కిషన్‌రెడ్డి కేసీఆర్‌ను రక్షిస్తున్నారు.. అంటూ అబద్ధాలు మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వద్ద గోదావరి జలాల వినియోగంపై కార్యాచరణ ప్రణాళిక ఉందా? యూరియా కొరత అన్ని దేశాల్లో ఉంది. మనకు కేంద్రం సరిపడా సరఫరా చేస్తోంది. కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిది. రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలతో బీసీలను మోసం చేస్తోంది. బీసీ రిజర్వేషన్లు పూర్తిగా వారికే ఇవ్వాలి. అందులో ముస్లింలకు చోటు కల్పిస్తే బీసీలకు అన్యాయం జరుగుతుంది. బీసీ సంఘాల నేతలు ఆలోచించాలి. కేంద్ర ప్రభుత్వం కాజీపేటలో నిర్మిస్తున్న రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో వచ్చే సంవత్సరం ఉత్పత్తి ప్రారంభమవుతుంది. దశలవారీగా రైలు ఇంజిన్లు, రైలు కోచ్‌లు, వ్యాగన్లు ఉత్పత్తి అవుతాయి. ఈ పరిశ్రమకు రూ.521 కోట్లు మంజూరయ్యాయి. సమీక్షించేందుకు శనివారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కాజీపేటకు వెళుతున్నా. భారత రాష్ట్ర సమితి వాళ్లు ఇది రైళ్లను కడిగే పరిశ్రమ అని ఎగతాళి చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూసేకరణ చేసివ్వాలని నేను అప్పట్లో కేసీఆర్‌కు 20 ఉత్తరాలు రాశా... అయినా పట్టించుకోలేదు. ఎంఎంటీఎస్ రెండో దశ యాదగిరిగుట్ట వరకు వేసేందుకు కేంద్రం అంగీకరించింది. ఎంవోయూ కుదిరింది. కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను జనవరిలో ప్రారంభిస్తాం. కేంద్రం రాష్ట్రానికి ఏం చేసిందని ప్రశ్నించే వారికి మోదీ అభివృద్ధి చేసిన 42 రైల్వే స్టేషన్లే సమాధానం చెబుతాయి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## వర్షంలో తన గొడుగు తానే పట్టుకుని వెళ్లిన సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారపరమైన ఆడంబరాలకు దూరంగా ఉంటారు. 75 ఏళ్ల వయసులోనూ ఆయన తరగని ఉత్సాహంతో ఉంటారు. ఇవాళ ఉండవల్లిలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. అయితే, ఆ సమయంలో వర్షం పడుతుండడంతో చంద్రబాబు స్వయంగా గొడుగు పట్టుకుని వెళ్లారు. పక్కనే భద్రతా సిబ్బంది, ఇతర స్టాఫ్ ఉన్నప్పటికీ, ఆయనే వర్షంలో గొడుగు వేసుకుని చలాకీగా నడుచుకుంటూ వెళ్లారు.దీనికి సంబంధించిన ఫొటోలను టీడీపీ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. ఎండైనా... వానైనా... దార్శనికుడి ముందడుగు... తానే పట్టాడు గొడుగు... అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

## నేను మంచివాడిని కాదు.. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం!

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన పార్టీ నాయకులను కేటీఆర్ శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏసీపీలు, డీసీపీలు, సీఐలు, ఎస్సైలు ఎవరైనా సరే, మన వారిని వేధిస్తున్న వారి పేర్లు రాసి ఉంచుకోవాలని కేటీఆర్ సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దని అన్నారు.

ఈ నెల 15న మల్కాజ్‌గిరి ఆషాడ మాస బోనాల చెక్కుల పంపిణీ సందర్భంగా అల్వాల్‌లో కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య ఘర్షణ జరిగింది. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరు కాగా, బీఆర్ఎస్ వారికి సీట్లు లేకుండా కాంగ్రెస్ వారే కూర్చోవడంతో గొడవ రాజుకుంది. ఇది తీవ్ర రూపం దాల్చి కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ నేతలపై దాడి చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.

## ఏపీకి మరో మూడ్రోజులు భారీ వర్ష సూచన

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

శనివారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరదలు, జలమయ ప్రాంతాల్లో ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ అధికారులు సూచించారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- మొదటి పేజీ తరువాయి

పెంచామని పేర్కొన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, బీసీ గురుకులాల సొసైటీ కార్యదర్శి సైదులు, 327 మంది గురుకుల ప్రిన్సిపళ్లతో వీడియో కాన్ఫరెన్సులో మంత్రి మాట్లాడారు. 'రీజినల్ కో ఆర్డినేటర్లు నిరంతరం గురుకులాల్ని తనిఖీ చేయాలి. ఉపాధ్యాయులు పిల్లలను పర్యవేక్షించాలి. ఏదైనా సంఘటన జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలి. పాఠశాలల్లో పరిశుభ్రత పాటించడంతో పాటు, విద్యార్థులకు అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించాలి' అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ముందు 'ప్రవేశాలు లేవు' బోర్డులు రావాలి

- మొదటి పేజీ తరువాయి

అనే బోర్డులు ఉండాలి. అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య అందిస్తారని తల్లిదండ్రులు నమ్ముతారు. మనం నిజంగా విజయం సాధించిన వారమవుతాం. ఇందుకోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకునేందుకు ఉపాధ్యాయులను నేరుగా కలవాలని నిర్ణయం తీసుకున్నాం. వచ్చే నాలుగేళ్లు విద్యార్థుల అభ్యసనఫలితాలపై దృష్టిసారిస్తాం" అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధాన ఉపాధ్యాయురాలు దుర్గాభవాని నుంచి మంత్రి ఈ సందర్భంగా సలహాలు, సూచనలు తీసుకున్నారు. అద్భుత పనితీరుతో ఉపాధ్యాయులందరికీ ఆదర్శంగా నిలిచారని ఆమెను ప్రశంసించారు.

**54 మందికి 500కు పైగా మార్కులు**

పెనమలూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ఐదేళ్లు పని చేసిన దుర్గాభవాని వృత్తి పట్ల నిబద్ధత చూపి విద్యార్థులను సమున్నతంగా తీర్చిదిద్దారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 54 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ఏడుగురు విద్యార్థులు ట్రిపుల్‌ఐటీల్లో ప్రవేశాలు పొందారు. రాష్ట్రంలో మొదటిసారి ప్రభుత్వ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఈవెంట్ నిర్వహించారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ ద్వారా వాల్ ఆర్ట్స్, డ్యాన్స్, మ్యూజిక్ తరగతులు, కంప్యూటర్ శిక్షణ అందించారు. ఈ పాఠశాల వినూత్న ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచింది. అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలకు వారే వినూత్న పరిష్కారాలు కనుగొంటున్నారు. తడిచిన ధాన్యం ఆరబోసే యంత్రంతోపాటు పాఠశాలలో చెత్తను శుభ్రం చేసేందుకు పాత వస్తువుల నుంచి బ్లోయర్ తయారీ, ఆల్కహాల్ సెన్సింగ్ హెల్మెట్ వంటివి ఇక్కడి విద్యార్థులు రూపొందించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి.




- నీటి సమస్యని పరిష్కరించాలి,
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేసి నిధులను కేటాయించాలి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),జూలై 18,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి డి ఎస్ యు ఆధ్వర్యం లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పేద విద్యార్థుల కు ప్రభుత్వం కళాశాలలపై దృష్టి సారించాలని ' కళాశాలలో సరైన టాయిలెట్స్ మరుగుదొడ్లు ప్రయోగశాలలు లేకపోవడం వాళ్ళ విద్యార్థులు ప్రయోగాలకు దూరమవుతున్న పరిస్థితి కోల్పోతున్నారు అని అందువల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు వెనుకంజలో ఉంటున్నారని. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కళాశాలలలో క్లాస్ రూమ్ లో ఫాన్స్, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలకు వచ్చాయని, సమస్యల వలయంగా మారుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవక పోవడం అడ్మిషన్లు కరువు అవడం, వీటికి ప్రధాన కారణం అని అన్నారు ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నత అధికారి డి ఏ ఈ ఓ : హెచ్. వెంకటేశ్వర్లు' స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యను విద్యార్థులకు అందేలా చూడాలని ప్రభుత్వ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని తెలియజేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో నాయకులు వి. భార్గవ్. ఎం. రాహుల్. ప్రణయ్ మహేష్ జి.గీతాంజలి శైలు.తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటా

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు తో కేటీఆర్



**సి కె న్యూస్ ప్రతినిధి:**రాబోయే రోజుల్లో వైరా నియోజకవర్గ గడ్డ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాజీ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో ధీమా వ్యక్తం చేశారు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనంతరం కేటీఆర్ తో గిరిబాబు మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏ కష్టం వచ్చినా నేనున్నానని కేటీఆర్ భరోసా కి ఇచ్చారు.

ప్రతి కార్యకర్తలు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది కార్యకర్తలు ఇప్పుడే నుంచి కష్టపడి గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయాలని గిరిబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు, రాబోయే స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## భద్రాద్రిలో మాదకద్రవ్యాలను నిర్మూలించాలి....

- శివారు కాలనీలలో పోలీసు నిఘా పెంచాలి.
- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐకి వినతి పత్రం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్)జూలై 18,** భద్రాచలం యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని పట్టణ వ్యాప్తంగా శివారు కాలనీల లో పోలీస్ నిఘా పెంచి అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ ఎస్సై సతీష్ కుమార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆది సతీష్ బాబులు మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలకు భద్రాచలం సరిహద్దు కేంద్రంగా ఉండటంతో చతిస్గడ్ ఒడిస్సా రాష్ట్రాల నుండి గంజాయి విపరీతంగా రవాణా జరుగుతుందని ఈ నేపథ్యంలో పట్టణంలో యువకులు, విద్యార్థులు సైతం గంజాయి కి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి అక్రమ మద్యం ప్రభావంతో యువత శనికి ఆవేశంలో హత్యలు దొంగతనాలకు పాల్పడుతున్నారని ఇటీవల జరిగిన ఘటనలే వాటికి ప్రత్యక్ష నిర్దర్శనమని అన్నారు. అంతే కాకుండా పట్టణ వ్యాప్తంగా శివారు కాలనీలలో రాత్రి సమయాలలో యువకులు, గుంపులు గుంపులుగా చేరి మద్యం సేవిస్తూ గొడవలకు దిగుతున్నారని దీనివల్ల శాంతిభద్రతలు లోపించి అసాంఘిక కార్యక్రమాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని కోరారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు యువకులకు భవిష్యత్తులో మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు సెమినర్లు సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం డివైఎఫ్ఐ బృందం నుండి వినతి పత్రం స్వీకరించిన పట్టణ ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే అనుమాన స్పందన ప్రాంతాలపై పోలీసునిగా పెంచామని రాత్రిపూట పట్టణ వ్యాప్తంగా పెట్రోలింగ్లు నిర్వహిస్తున్నామని శాంతి భద్రత పరిరక్షణ కొరకు కావలసిన అన్ని చర్యలను చేపడుతున్నామని తెలిపారు. ఇదే సందర్భంలో పోలీసులకు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు సహకరించి యువకులు విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారిని చైతన్యపరిచేందుకు కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు వాకదాని మురళీకృష్ణ పోసి అజయ్ కుమార్ నాని శ్రీను తదితరులు పాల్గొన్నారు



**సికే న్యూస్,ఆత్మకూర్ సూర్యాపేట......**

మండలంలోని నెమ్మికల్ గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ గారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు, వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గారు

## ధర్మసాగర్ మండలంలోని అన్ని పాఠశాలల్లో అన్ని రకాల ఆన్లైన్ పనులు సత్వరమే పూర్తి చేయాలి.డాక్టర్ రామ్ధన్ మండల విద్యాధికారి.



**సీకే న్యూస్ జూలై 18 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** స్థానిక ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, టీచింగ్ లెర్నింగ్ సెంటర్ లో మండల విద్యాధికారి డాక్టర్ రామ్ ధన్ అధ్యక్షతన ధర్మసాగర్ మండల కేంద్రంలోని అన్ని ప్రాథమిక ,ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై నెలన్నర రోజులు గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని సమీక్ష సమావేశం" నిర్వహించారు. పాఠశాలల వారీగా పాఠ్యపుస్తకాలు ,నోట్ పుస్తకాలు, యూనిఫామ్ లు, బేస్ లైన్ పరీక్షలు ,ఫేషియల్ అటెండెన్స్ ,పీఎం పోషణ్ మధ్యాహ్న భోజన స్కీం ఇతర విద్యా సంబంధ అంశాల సమగ్ర సమీక్ష చేశారు. ఇంకనూ పాఠశాలల్లో పూర్తికాని ఆన్లైన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ధర్మ ప్రకాష్, శ్రీనివాస రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నాగేశ్వరి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్పిసిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి మొట్ట మొదటి మహిళా అధ్యక్షురాలిగా చిట్టే లలిత ఏకగ్రీవ ఎన్నిక.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**రెడ్ క్రాస్ బిల్డింగ్ నందు ప్రతిష్టాత్మక గ్రీన్ భద్రాద్రి 2025-2026 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షురాలిగా చిట్టే లలిత, ప్రధాన కార్యదర్శిగా లకావత్ వెంకటేశ్వర్లు (ఎల్. వి ), కోశాధికారిగా పూసం రవికుమారి, వైస్ ప్రెసిడెంట్లుగా సుబ్రహ్మణ్యం, తుమ్మల రాణి, కో ఆర్డినేటర్ గా లాయర్ పామరాజు తిరుమలరావు, జాయింట్ సెక్రటరీగా కమ్మ వాణిరామ్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేయటం జరిగింది . తనని అధ్యక్షురాలుగా నియమించిన సంస్థ పెద్దలకి కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రీన్ భద్రాద్రి ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్తానని, భద్రాచలం పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చి దిద్దటానికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షురాలు చిట్టే లలిత అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ యేగి సూర్య నారాయణ, మాజీ అధ్యక్షులు పల్లింటి దేశప్ప, బోనాల నాగ సూర్యనారాయణ,కామిశెట్టి కృష్ణార్జునరావు, ఎ. ఉమాశంకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఆధార్ క్యాంపులకు ప్రజల నుండి విశేష స్పందన.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల నిర్వహించిన ఆధార్ క్యాంపులకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9 నుండి జూలై 17, వరకు నిర్వహించిన మెగా ఆధార్ క్యాంపుల్లో మొత్తం 6,159 మంది తమ ఆధార్ నమోదు, సవరణలు వంటి సేవలను పొందారని తెలిపారు. ఇందులో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన క్యాంప్లో అత్యధికంగా 3,772 మంది, భద్రాచలం క్యాంప్లో 801 మంది, ఇల్లందులో 714 మంది, మణుగూరులో 525 మంది, దమ్మపేటలో 347 మంది పాల్గొన్నారు. అన్ని క్యాంపులకు కలిపి మొత్తం 3,500 ఫిర్యాదులు స్వీకరించబడి పరిష్కారానికి చర్యలు చేపట్టబడ్డాయి అన్నరు.

ప్రజలు ఇంకా ఆధార్ సవరణలు లేదా ఆధార్ ఆధారిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయాలి అంటే తమ మండలాల్లోని ఆధార్ సేవా కేంద్రాలను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచిస్తున్నారు. ప్రస్తుతం దుమ్ముగూడెం, చర్ల, గుండాల, దమ్మపేట, మణుగూరు, భద్రాచలం, ఇల్లందు, టేకులపల్లి, ముల్కలపల్లి, అన్నపూరెడ్డిపల్లి, అశ్వాపురం పినపాక, కరకగూడెం, కొత్తగూడెం, పాల్వంచ , సుజాత్‌నగర్, చంద్రుగొండ, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి వంటి మండలాల్లో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సేవలు పంచాయతీ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు మరియు స్కూల్ ఆధార్ టీంలు ద్వారా లభిస్తున్నాయి. కొన్ని మండలాల్లో త్వరలో ఆధార్ సేవలు ప్రారంభమవుతాయనీ అధికారులు తెలిపారు.

స్కూల్ ఆధార్ టీమ్‌కు సంబంధించి ఏవైనా వివరాలు కావాలంటే జిల్లా మేనేజర్ వంశీ (ఫోన్ నంబర్: 7331115024)ను సంప్రదించవచ్చు. ప్రజలకు విజ్ఞప్తి ఏమిటంటే %-% మీ ఆధార్ మీ హక్కు. అందుచేత అవసరమైన అప్డేట్లు తప్పనిసరిగా చేయించుకోవాలి అని ఆధార్ సేవలపై ఫిర్యాదులు, సలహాల కోసం యు ఐ డి ఏ ఐ హెల్ప్‌లైన్ నంబర్ 1947 లేదా ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు ను కలెక్టరేట్‌లో సంప్రదించవచ్చు అని కలెక్టర్ తెలిపారు .

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం..

- రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- అన్ని ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకుందామని పిలుపు
- కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశాల నిర్వహణ
- కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం



**సి కె న్యూస్ ప్రతినిధి**: కొత్తగూడెం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు.

ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం..

పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం

దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు.

ఈ సమావేశాల్లో..: తూము చౌదరి, పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తి తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన కేశంపేట నాయకులు

**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 18:**తెలంగాణ రాష్ట్రం ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పాలమూరు పార్లమెంటు సభ్యురాలు , భారతీయ జనతా పార్టీ జాతీయఉపాధ్యక్షురాలు శ్రీమతి డీకే అరుణమ్మ గారిని మర్యాదపూర్వకంగా పాలమూరు జిల్లాలోని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేశంపేట భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పసుల నరసింహ యాదవ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్వకోలు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో , కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

- డి ఈ ఓ, ఎం ఈ ఓ, టీచర్స్ , లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి.
- రాష్ట్రంలో 3609 పాఠశాలలు గదిలో ఐదు తరగతులు విద్యార్థులు చదువును కొనసాగిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి.
- ఒకే టీచర్ గా ఉన్న 4202 పాఠశాలలు మన రాష్ట్రంలో ఉన్నాయి
- విద్యా రంగ సమస్యలు పరిష్కారం చేయకపోతే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం.
- పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నిరసన




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించకుండా చేపట్టిన బడిబాట కార్యక్రమంతో విద్యా లక్ష్యాలు నెరవేరకుండా ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురవుతుందని పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ సభ్యులు మునిగేలా శివ ప్రశాంత్ , దండుగుల రామ్ చరణ్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు అన్నారు. పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో కళాశాల, హైస్కూల్ వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం విద్యార్థులు పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు కేవలం ఒకే ఒక్కరు ఉపాధ్యాయులు ఉండి పాఠ్యాంశాలు బోధిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి ఉందని ఇద్దరు మాత్రమే టీచర్లు ఉన్న పాఠశాలు అనేక ఉన్నాయని వారు తెలిపారు. మూత్ర శాలలు,మరుగుదొడ్లు ఉపయోగాలు లేని పాఠశాలలు,రక్షిత మంచినీళ్లు లేని పాఠశాలు,కంప్యూటర్లు లేని పాఠశాలలు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పట్టింపు లేకుండా బడిబాట కార్యక్రమాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రి లేని దుస్థితి ఉందని అంతేకాకుండా రాష్ట్రంలో 29 జిల్లాలలో డీఈఓ పోస్టులు లేవని 539 మండలాలలో ఎంఈఓ పోస్టులు కేటాయించకుండానే విద్యా సంవత్సరం ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు లేరనే సాకుతో 2000 పాఠశాలలను మూసి వేస్తున్నారని సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వ పాఠశాలను మూసివేస్తే ప్రభుత్వ విద్యను ఎవరు కాపాడుతారని అన్నారు. రాష్ట్రంలో అనేక పాఠశాలలలో విద్యార్థినీలకు టాయిలెట్ సౌకర్యం లేవని ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ పాలన ప్రజా పాలన ఏవిధంగా అవుతుందని వారు ప్రశ్నించారు. అప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మధ్యాహ్నం భోజన పథకంలో మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మంచినీటి సమస్యని తరగతు గదులని ఆధారంగా పెంచాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంధ్య, రవళి, రామ్ చరణ్ పవన్ కళ్యాణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## మాడవీధుల విస్తరణ పనులు వేగవంతం చేయాలి.

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న మాడవీధుల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
శుక్రవారం భద్రాచల పర్యటనలో భాగంగా మంత్రి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాడవీధుల అభివృద్ధి ప్రణాళిక, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, భద్రాచల రామాలయం రాష్ట్రానికి ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యమున్న స్థలం. ఇక్కడికి వేలాదిగా భక్తులు వస్తారు. వారి కోసం చేపడుతున్న మాడవీధుల విస్తరణను ఏ మాత్రం ఆలస్యం చేయకూడదు. పనులు వేగవంతంగా పూర్తి చెయ్యాలి అని అన్నారు.
మాడవీధుల విస్తరణలో భాగంగా పరిహారం ఇచ్చిన ఇండ్లను తక్షణమే తొలగించాలని, ప్రజలతో సంప్రదించి శాంతియుతంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీనితో పాటు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఈ ప్రణాళిక భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు మార్గదర్శకంగా ఉండేలా రూపొందించాలన్నారు.
మంత్రి పర్యటనలో జిల్లా అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల ఇంజినీర్లు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం..





- భద్రాచలం నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు...
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),జూలై 18,** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పాల్గొన్నారు. సభ ప్రాంగణాని కి విచ్చేసిన మంత్రికి మహిళలు ఘనంగా స్వాగతం పలిచారు. అనంతరం మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రగతి నివేదికలను వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనమని ఆయన వివరించారు.
గత పాలనలో చెల్లించని 3750 కోట్ల పావల వడ్డీ బకాయిలు చెల్లించలేదని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఎర్పడిన తర్వాత 865 కోట్లు మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామని మంత్రి చెప్పారు. అంతేకాక, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి 2 లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల బీమా కల్పించినట్లు వివరించారు.
గత పాలనలో 18 నుండి 60 ఏళ్ల వయస్సు మహిళలకే స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం ఉండేది. ఇప్పుడు 15 నుండి 65 ఏళ్ల వయస్సు గల మహిళలకు సభ్యత్వ అవకాశాన్ని కల్పించడం ద్వారా లక్షలాది మంది లబ్ధిపొందుతారని అన్నారు.
పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన లక్ష్యంగా తీసుకున్న ప్రభుత్వం, తొలి దశలో అశ్వరావుపేట నియోజకవర్గాని కి 4,500 ఇళ్లను మంజూరు చేసింది. అలాగే, భద్రాచలం నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.
మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులే ఇవ్వలేకపోయిందని, నేటి ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం రేషన్ కార్డుతో పాటు, ఆరోగ్యానికి హానికరమైన దొడ్డు బియ్యం స్థానంలో పోషక విలువలతో కూడిన సన్నబియ్యాన్ని అందించుతోందని మంత్రి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రతి గూడెంకు విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో పేదల కష్టాలను తీర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.
భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా భద్రాచల%శీ% ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందిందన్నారు. భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని 390 మహిళ సమాఖ్య సంఘాల ద్వారా సుమారు 40000 మంది మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మహిళా శక్తి ద్వారా సమాజాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల కరెంటు వంటి సంక్షేమ పథకాలు మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందెందుకు ఉపయోగపడుతున్నాయి అన్నారు. భద్రాచలంలోని గిరిజన మహిళలు తయారు చేసే రాగి మాల్ట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది అన్నారు. ఇందిర మహిళా శక్తి సంఘాల ద్వారా ఆహార పదార్థాలు తయారీతో భద్రాచలం నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.**

భద్రాచలం నియోజకవర్గం లోని మహిళలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ ప్రాంత మహిళలు తయారు చేసే ఆహార పదార్థాలు దేశంలోని ఇతర ప్రాంతాల మహిళలకు ఆదర్శప్రాయం అన్నారు.ప్రభుత్వం నేడు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. రేషన్ కార్డుల మంజూరు, ఆర్థిక సహాయ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు వంటి వాటి ద్వారా ఇంట్లో ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతోంది అన్నారు.

**ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ..**

ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, రేషన్ కార్డులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులు నిర్వహణ, 500 కే గ్యాస్ బండ వంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు.

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు.
అనంతరం భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని 268 స్వయం సహాయక సంఘాలకు 17.64 కోట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా 268 స్వయం సహాయక సంఘాలకు 17.64 కోట్లు మరియు లోన్ బీమా ద్వారా 17 మంది సభ్యులకు 22 లక్షల 49 వేల 230 రూపాయలు, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డి ఎస్ఓ రుక్మిణి, భద్రాచలం తాసిల్దార్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..

- పినపాక నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..
- ఈఎస్ఐ ఆసుపత్రి స్థాపనకు ముందడుగు..
- సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గం ఆయకట్టుకు సాగునీరు అందజేస్తాం.
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / బూర్గంపాడు ప్రతినిధి,( సాయి కౌశిక్ ),జూలై 18,** పినపాక నియోజకవర్గ పరిధిలోని బూర్గంపాడు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సభా ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పినపాక నియోజకవర్గం పరిధిలో మహిళా మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కల్పిస్తున్న పథకాల గురించి ప్రగతి నివేదికను తెలియజేశారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..
తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోంది అన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం, అని తెలిపారు .
గత ప్రభుత్వం పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో శుక్రవారం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందింది, అని అన్నారు.
గత ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు.
గత పాలనలో 18–60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15%–%65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు. పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో పినపాక నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. పినపాక నియోజకవర్గానికి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు.
అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి తెలిపారు.
గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల రాసిన కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డ్ మాత్రమే కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడాన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూమి దారులను ఇబ్బందులకు చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి అన్నారు.
సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గం లోని సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని తెలిపారు. పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ మారుమూల గిరిజన ప్రాంతంలో పొల్యూషన్ కూడా అధికంగా ఉంటుందని, కార్మికుల వైద్య సేవల కోసం రెవెన్యూ శాఖ మంత్రిగా ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయించే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. గోదావరి పరివాహక ప్రాంతమైన పినపాక మరియు భద్రాచలం నియోజకవర్గం వర్షాకాలం వచ్చిందంటే ముంపు ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించేవారని, ముంపు ప్రాంత ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా వారికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.
పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పినపాక నియోజకవర్గం లో 4700 స్వయం సహాయక సంఘాలలో 46వేల మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం ద్వారా కుటుంబం, గ్రామం మరియు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆర్థిక మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ బండ, మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యు, రేషన్ కార్డులు, పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో ఇప్పటికే 4500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యం అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థాపనకు మంజూరు, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సు నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దోమలపాడు ప్రాజెక్టు అభివృద్ధి కోసం నిధులు కేటాయించవలసిందిగా మంత్రిని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆసుపత్రి స్థాపన మరియు సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలని మంత్రిని కోరారు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ..**

ఇందిరా మహిళా శక్తి సంబరాలు – మహిళల అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం..
మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి 500 రూపాయల్లో గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు మరింతగా స్వేచ్ఛను కలిగిస్తున్నాయని చెప్పారు. ఇంటి పనులతో పాటు మహిళలు స్వయం ఉపాధికి తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ కొత్త యూనిట్లను స్థాపిస్తూ మోడల్‌గా మారుతున్నారని వివరించారు. వడ్డీ లేని రుణాలు, మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, గ్రామీణ స్థాయిలోనూ మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని తెలిపారు. ఇంటికి యజమానిగా మారుతున్న మహిళలు ప్రభుత్వ సహకారంతో స్వయం సమృద్ధికి పురోగమిస్తున్నారని కలెక్టర్ అన్నారు.
అనంతరం బ్యాంకు లింకేజీ ద్వారా19.18 కోట్లు, వడ్డీ లేని రుణాలు 3341 సంఘాలకు 3.26 కోట్లు మరియు రుణబీమా ద్వారా ఐదు లక్షల 5,19 రూపాయల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి, పినపాక తాసిల్దారు నరేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పలహార బండి ఊరేగింపుకు ఆహ్వాన పత్రిక అందజేసిన దుబ్బాక సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి





సీ కే న్యూస్ :శుక్రవారం నాడు హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, చేగుంట మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ ఆధ్వర్యములో జరిగే మహంకాళి అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది..

ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), కాశపోయిన భాస్కర్, అంకన్నగారి సాయికుమార్, తాడెం వెంగళరావు,కోమటిరెడ్డి పద్మారెడ్డి గార్లు పాల్గొనడం జరిగింది.

# రంగ రంగ వైభవంగా ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

- షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవవార్డ్ రాఘవేంద్ర కాలనీలో
- డప్పు చప్పులు పోతురాజుల విన్యాసాలతో ఘనంగా ప్రారంభమైన బోనాలు ఉత్సవాలు
- బంగారు మైసమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- అధిక సంఖ్యలో పలు కాలనీల నుంచి భారీగా తరలివచ్చిన మహిళలు



సి.కె న్యూస్ షాద్ నగర్: జులై 18 :డప్పుల మోతలు పోతురాజు విన్యాసాలు డోలు భాజాలతో షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డ్ రాఘవేంద్ర కాలనీ, భాగ్యనగర్ కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, నోబుల్ పార్కు కాలనీ, క్రిస్టియన్ కాలనీ లలో మైసమ్మ బోనాలు అంగరంగ వైభవంగా ఊరేగింపుతో మొదలై అమ్మవారికి నైవేద్యంతో ముగిశాయి. అయితే నేటి సాయంత్రం బోనాల కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి రాఘవేంద్ర కాలనీ బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు కాలనీలకు చెందిన మహిళలు భారీగా తరలివచ్చి ఆ బంగారు మైసమ్మకు బోనాలతో నైవేద్యం సమర్పించారు ఆ మైసమ్మ తల్లి దీవెనలు తమ కుటుంబం పై ఎల్లవేళలా చల్లగా ఉండాలని మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవాల్లో వెంపటి పందు, కాశన్న టీచర్, చెట్ల నరసింహ ముదిరాజ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వావిలాల సుజీవన్, రాజశేఖర్ శర్మ,బైరమోని మహేష్,వెంపటి నాగేశ్వర్, వెంకటేష్ ఆర్టీసీ,చెట్ల వెంకటేష్ ముదిరాజ్, గుట్టు యాదవ్, సల్ల మహేష్ ముదిరాజ్, రావ్ రెడ్డి, బాలు ముదిరాజ్,రెడ్డిమోని శ్రీనివాస్,రాయల అజయ్,నాని వెంకట్,శ్రీను వంశీ, సి కే శేఖర్ గౌడ్, నరేందర్ రెడ్డి,ర్యాకల ఈశ్వర్, భూషణ్ ముదిరాజ్, నందిగామ జంగయ్య,నందిగామ శీను, మరియు పలువురు కాలనీవాసులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)జూలై 18,సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇల్లందులోని సింగరేణి సమస్యలపై ఆయన చర్చించారు. ముఖ్యంగా ఏరియా నుంచి బొగ్గు రవాణాను పెంచాలని, లారీ యజమానులు సమస్యలను దృష్టిలో పెట్టుకొని పరిశీలించాలని కోరారు. ఇల్లందు, కోయగూడెం గనుల అభివృద్ధిపై దృష్టి సారించాలని విన్నవించారు. ఇంకా ఇల్లందు ఏరియాలోని పలు సమస్యలని డైరెక్టర్ (పా) దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంట చిట్టిబాబు, సాంబమూర్తి, ఎమ్మెల్యే మిత్ర బృందం పాల్గొన్నారు

# చిన్న గొల్లగూడెం లో అభిమిత్ర కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం



సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ : ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో యువతకు పోలీస్ శాఖ వారు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్సై జి. కృష్ణ ప్రసాద్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలోని యువత మత్తు పదార్థాలను వినియోగించరాదని, తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయకూడదని తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పుడూ ఉంచుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని తెలియజేశారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అలా ఇచ్చిన వారి తల్లిదండ్రులపై కేసులు చేయబడతాయని తెలిపారు.

యువత అమ్మాయిల జోలికి వెళ్లరాదని దీనివల్ల వారిపై ఫోక్స్ యాక్ట్ మోపబడితే వారి జీవితాలు ఎలా అవుతాయో యువతకు అవగాహన కలిగించారు. ఫోక్స యాక్ట్ పైన కూడా యువతకు అవగాహన కలిగించారు. ములుగు జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసినటువంటి అభయ మిత్ర కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం చిన్న గొల్లగూడెం లో ఏర్పాటుచేసి యువతకి వాలీబాల్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# “కరకాగూడెం “తరలి వెళ్లిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు.



- కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన నాయకులు వనమా రాఘవ.
- రేగా కాంతారావు పరామర్శించిన వనమా.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ రేగా కాంతారావు తల్లి నరసమ్మ దశదినకర్మలలో పాల్గొనేందుకు మాజీ మంత్రి వర్మ వెంకటేశ్వరరావు పినపాక మండలం లోని కరకగూడెం గ్రామానికి తరలి వెళ్లారు శుక్రవారం పాల్వంచలోని వనమా వెంకటేశ్వరరావు స్వగృహం నుండి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్లారు. ఈ కార్యక్రమం లో పాల్గొనేందుకు కరకగూడెం వచ్చిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు ఆ గ్రామంలో మాజీ మంత్రి వనమా ఘన స్వాగతం పలికారు. అలాగే కేటీఆర్ మాజీ మంత్రి వనమా ను చూసి ఏం పెద్దాయన అంటూ పలకనించారు. అలాగే జిల్లాలో పార్టీ కి సంబంధించిన విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ తో కలిసి రాష్ట్ర నాయకులు రాఘవేంద్రరావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావులు జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావును పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. తొలుత కాంతారావు తల్లి నరసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వనమాతోపాటు బిఆర్ఏఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ఆ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా కోసం వెళ్లి సొమ్మసిల్లిన మహిళా రైతు.

- సౌకర్యాలు లేక గంటల తరబడి క్యూలోనే రైతులు.
- యూరియా ఈరోజు లేదు రేపు వస్తాది అని కూడా అక్కడ చెప్పే వారే లేరు.
- యూరియా ఎరువుల కోసం రైతుల కష్టాలు.
- యూరియా కోసం అప్పు తెచ్చుకున్న డబ్బులు ఆస్పటల్ పాలు.
- కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు తీవ్ర ఇబ్బందులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/లక్ష్మీదేవి పల్లి ప్రతినిధి,( సాయి కౌశిక్),జూలై 18,కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్‌లో యూరియా ఎరువుల కోసం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. ఉదయం ఆహారం వండుకునే సమయం లేకుండా, చాలా మంది రైతులు ఆకలితోనే బయలుదేరి, పొద్దునే మార్కెట్‌కు వెళ్లి లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది.టోకెన్ విధానం లేకుండా స్వయంగా లైన్‌లో ఉండాల్సిందేనని విధించిన నిబంధన రైతులకు తీవ్రమైన అసౌకర్యాన్ని కలిగిస్తోంది. మధ్యాహ్నం 1:00 గంటలకు మార్కెట్ లంచ్ విరామానికి వెళ్లడం, తిరిగి 3:00 గంటలకు మాత్రమే సరఫరా ప్రారంభించడంతో, ఈ గ్యాప్ సమయంలో రైతులు ఎక్కడికీ వెళ్లక, లైన్ తప్పిపోతుందనే భయంతో అదే స్థలంలో ఉండాల్సి వస్తోంది.యూరియా ఎరువుల కోసం 40 కిలోమీటర్ల ప్రయాణం చేసి ఉదయం 10 గంటల లోపు వచ్చినా, గంటల తరబడి లైన్‌లో నిలబడినా ఎరువులు దొరకడం లేదు. రేపు రా అని పంపిస్తున్నారు. రెండో రోజు వచ్చినా అదే పరిస్థితి. ఈరోజు యూరియా అయిపోయింది రేపు వస్తాది అని కనీసం చెప్పేవారు గానీ ఒక నోటీస్ బోర్డు మీద కూడా రాసి పెట్టలేని నాధుడే కరువయ్యారు.ఈ విషయాన్ని అక్కడి స్టాఫ్‌తో మాట్లాడితే, మేమేమి చెయ్యాలి? అని తప్పుకుంటున్నారు. కానీ వాస్తవానికి తెలిసిన వ్యక్తులకు, పలుకుబడి ఉన్నవాళ్లకు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. అమాయక రైతులను మోసం చేస్తున్నారు.రైతులకు ఒక్కో కట్టా ధర రూ.266కు సరఫరా చేయాల్సిన యూరియా కట్టలు గరిష్టంగా -4 మాత్రమే ఇవ్వగా, మిగతా కట్టాలు బ్లాక్ మార్కెట్‌కు మళ్లుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ వెలుపల ఒక్కో యూరియా కట్టు ధర రూ.700 వరకూ చేరుతున్నట్లు సమాచారం. బుధవారం 16 జులై 2025 లక్ష్మీదేవిపల్లి మండలం చింతకుంట గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు గంటల తరబడి లైన్‌లో నిలబడటంతో స్పృహతప్పి పడిపోయి ఆసుపత్రిలో చేరిన సంఘటన చోటు చేసుకుంది. వ్యవసాయం కోసం అప్పుగా తెచ్చుకున్న డబ్బులు ఆసుపత్రి ఖర్చులకు వెచ్చించాల్సిన పరిస్థితి తలెత్తిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు అవసరమైన మెరుగుదలలు రైతుల కష్టాలను తగ్గించేందుకు సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ మార్కెట్ యాజమాన్యం పలు అంశాల్లో తక్షణమే చర్యలు తీసుకోవాలి.వేయిటింగ్ హాల్ ఏర్పాటు - రైతులు వరుసలో నిలబడాల్సిన అవసరం లేకుండా కూర్చునే సౌకర్యం కలిగిన హాళ్లు ఏర్పాటు చేయాలి.శుద్ధి నీటి సౌకర్యం ఉచితంగా తాగునీరు వంటి వసతులు కల్పించాలి. సౌకర్యవంతమైన టోకెన్ సిస్టం ముందస్తుగా టోకెన్లు జారీ చేసి, కాలానుగుణంగా ఎరువుల పంపిణీ జరగాలి. మహిళలకు ప్రత్యేక క్యూలైన్ / శౌచాలయాలు - మహిళా రైతుల కోసం ప్రత్యేక క్యూలైన్లు, శుభ్రమైన శౌచాలయాలు ఏర్పాటు చేయాలి.వేలిముద్ర ఆధారిత పంపిణీ పద్ధతి - రైతు ఆధార్ ఆధారంగా సరఫరా చేసి బ్లాక్ మార్కెట్‌ని అరికట్టాలి.బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు - బ్లాక్ మార్కెట్ ద్వారా ఎరువులు విక్రయించే వారి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.రైతుల శ్రమను గౌరవిస్తూ, ప్రభుత్వం ఈ అంశాలను పట్టించుకుని రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా వెంటనే స్పందించాలని ఆశిస్తున్నా రైతులు.

# వెంకటాపురం-అలుబాక రహదారి ధ్వంసం.


## మరమ్మతులకు వెంటనే చర్యలు తీసుకోవాలని టీడీపీ డిమాండ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,రాళ్లవాగు బ్రిడ్జి మరమ్మత్తుల వలన వెంకటాపురం నుండి అలుబాక వరకు రహదారి పై ఇసుక లారీలు తిరగడం వలన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినట్లు తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. ఈ గుంతల కారణంగా అంబులెన్స్‌లు, బస్సులు వంటి రవాణా వాహనాలు కూడా రోడ్డు మీద సాగలేని పరిస్థితి ఏర్పడిందని, రహదారి పూర్తిగా ధ్వంసమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, రహదారి మరమ్మతులకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం తెలుగుదేశం పార్టీ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం, కొడాలి చంటి,రేపాక రాంబాబు,అబ్బినేని శ్రీనివాస్, కొండవీటి అశోక్, కానమిల్లి రాఘవ, వెంకటాపురం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొనే బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గుండె, లివర్ సంబంధిత వ్యాధితో ఉద్యమ నాయకురాలు మంజుల.

- టీఎన్జీవో అధ్యక్షులు వెంకట పుల్లయ్య సాయం
- ఉద్యమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని రైటర్ బస్తి ఏరియాలో పేద కుటుంబానికి చెందిన దళిత, నేతకానీ మహిళా జాడి మంజుల గత కొంత కాలంగా గుండె, లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.మంజుల చిన్న తనం నుండే చాలా చురుకుగా, చదువుల్లో కూడా ముందుఉంటూ పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశారు. తర్వాత తల్లిదండ్రులను కోల్పోయి, అయినవారు అందరూ ఉన్నా, విద్యార్థి సంఘం పిడిఎస్యు పనిచేసి, పి ఓ డబ్ల్యు మహిళా సంఘం లో పనిచేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన ముద్ర వేసుకున్నారు. విద్యా సంస్థలో ఏ సమస్యలున్నా, విద్యార్థుల తరఫున గాని తల్లిదండ్రులు తరఫున గాని ఎట్లాంటి ఇబ్బందులు కాకుండా చూసుకున్నటువంటి వ్యక్తిత్వం ఆమెది. విద్యా సంస్థల యాజమాన్యాలు కూడా మంజుల చాలా సుపరిచితురాలు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలోనే తెలంగాణ ధూమ్ ధామ్, జానపద కళాకారుడు,విద్యార్థి, ఉద్యమ కారులు కొండ జంపన్న ను పెళ్లి చేసుకున్నారు. తర్వాత ప్రస్తుతం కొత్తగూడెంలో భర్త కొండ జంపన్న తో కలిసి ఉంటున్నారు. జంపన్న జర్నలిస్ట్ గా కొత్తగూడెం లో పని చేస్తున్నారు.బాబు పుట్టిన తర్వాత ఈ సమస్య ఉత్పన్నమైంది.భర్త జంపన్న,తోబుట్టువులు,కలిసి చేతనైన కాడికి వైద్యం చేయిస్తున్నారు. వైద్య ఖర్చులు, మందులు భారం అవుతుండడంతో స్తోమత లేక ఎదురు చూస్తుండగా నెల క్రితం టీఎన్జీవో అధ్యక్షులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య కు విషయం చెప్పగా వెంటనే స్పందించి హైదరాబాద్ లో ఉన్న మహావీర్ హాస్పిటల్ కు స్వయంగా దగ్గర ఉండి పంపించారు. మీడియా యూనియన్ నాయకులు, మనం పత్రిక బృందం, స్నేహితులు చరవాణి ద్వారా ఆశ్రయించి సాయం కోరగా స్పందించిన వారు పూర్తి వివరాలు తెలుసుకుని ధైర్యం చెప్పి వారి సభ్యులందరి తరపున వైద్య ఖర్చులు, మందుల నిమిత్తం ఆర్థిక సాయాన్ని ఫోన్ పే ద్వారా ప్రత్యక్షంగా అందించారు. సాయం పొందిన మంజుల వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం మంజుల హైదరాబాద్ లోని మహావీర్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. చికిత్స కోసం, పరీక్షలు, మందుల కోసం వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించిన వారు మాట్లాడుతూ తోటి ఉద్యమ మిత్రులు, శ్రేయోభిలాషులు, సామాజిక, రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు మానవత్వంతో స్పందించి మహిళ ఉద్యమకారురాలు మంజులని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమకు తోచినంత సాయం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.సాయం చేయదలచిన వారు ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ కొండా జంపన్న-మంజుల 9640542368, 9704732305 కి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వ చేయూత...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- అన్ని పథకాలు మహిళల పేరునే.. ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే..
- సంక్షేమ కార్యక్రమాలు ఆపే ప్రసక్తే లేదు
- ఖమ్మం నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్న మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -18:** రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, శుక్రవారం స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని, ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే అని అన్నారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మొదటి సంవత్సరం 21 వేల కోట్లు అందించామని, రెండో సంవత్సరం ఇప్పటికే 6 వేల కోట్లు మహిళలకు అందించినట్లు తెలిపారు. మహిళల రుణాల రికవరీ 99 శాతం, కొన్నిచోట్ల 100 శాతం ఉందన్నారు. జిల్లాలో 2 లక్షల మంది మహిళలు ఉంటే, స్వయం సహాయక సంఘాల్లో 40 వేల మంది మాత్రమే సభ్యులున్నారని, సంఘాల్లో నమోదు కాని వారందరూ వెంటనే నమోదు అవ్వాలని అన్నారు.

రాష్ట్రంలో 22 వేల 5 వందల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, అర్హులకు ముందుగా మొదటి విడతలో అందజేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడతలో వచ్చినట్లు, గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి అందజేస్తామన్నారు.

కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, లోన్లు, ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఆపే ప్రసక్తే లేదని, ఈ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు.

వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నగర పరిధిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలం తో వెలుగుమట్ల అర్బన్ పార్క్ జిల్లాకు ఒక మంచి ఆస్తి అని అన్నారు. భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేసి, ప్రజలు ఒక గంట పార్క్ కు వచ్చి, వాకింగ్ చేస్తే, అన్ని బాధలు మర్చిపోయి, ఆహ్లాదంగా గడిపేలా చర్యలు చేపడతామన్నారు. ఫెన్సింగ్ చేసి, జంతువుల తెచ్చి, పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు, ఒకదాని వెంట ఒకటి అన్ని సౌకర్యాలు కల్పించి భవిష్యత్తులో బ్రహ్మ%శీ%డమైన పార్క్ గా, హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్క్ కు ప్రజలు వచ్చినట్లు, అర్బన్ పార్క్ ను తీర్చిదిద్దుతామన్నారు.

ఖిల్లా రోప్ వే పనులు చేపట్టి, టూరిజం, మునిసిపల్ శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని, ఖమ్మం ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా పరిస్థితులు సృష్టిస్తామని అన్నారు. ఖమ్మం పచ్చగా, పరిశుభ్రంగా, ఆనందంగా ఉండేలా అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా స్వయం సహాయక సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కొట్టించి, వారికి 5.6 కోట్ల రూపాయలు, వడ్డీ లేని రుణాలు అందించి, అంచెలంచెలుగా మహిళల ఆర్థిక అభివృద్ధి కి చర్యలు చేపట్టిందన్నారు.

జిల్లాలో 9 వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉండి, రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉన్నామని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 2700 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రమాద భీమా, లోన్ భీమా, జిల్లాలో 20 వేల కొత్త రేషన్ కార్డులు, 60 వేల కొత్త సభ్యుల చేర్పు, ఒక్కో సభ్యునికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 3వేల నూతన రేషన్ కార్డుల జారీ జరిగిందని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి 934 సంఘాలలోని 9340 మంది సభ్యులకు 1.18 కోట్లు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 2958 సంఘాలలోని 29580 మంది సభ్యులకు 2.81 కోట్లు, ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 3.99 కోట్ల వడ్డీ లేని రుణాలు, మరణించిన 15 మంది సభ్యులకు రూ. 11.76 లక్షలు లోన్ భీమా మంజూరు చేసి, సంబంధిత సంఘాలకు చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయీస్ శ్రీలత, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిగూడెం భూములపై సాగులో ఉన్న ఆదివాసుల కు, పేదలకే పట్టాలి ఇవ్వాలి.



ఏఐకేఎంకేస్ జాతీయ నాయకులు ప్రసాదన్న.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 18,** రెడ్డిగూడెం 126 సర్వేనెంబర్ భూముల పై ఆదివాసులు పేదలకే హక్కు కల్పించాలని ఏఐకేఎంకే జాతీయ నాయకులు ప్రసాదన్న డిమాండ్ చేశారు. రెడ్డిగూడెంలో ఆదివాసులు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, సారపాక భూఆక్రమణదారుల నుండి రక్షణ కల్పించాలని తెలంగాణ రైతు కూలి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పాల్వంచలోని నటరాజ్ సెంటర్ నుండి దమ్మపేట క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జరిపి జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏ ఐ కే ఎం కే ఎస్ జాతీయ నాయకులు ప్రసాదన్న మాట్లాడుతూ.. పాల్వంచ మండలం పాండురంగాపురం రెవిన్యూ ప్రభాత్ నగర్ (రెడ్డిగూడెం) శివారు 126 సర్వేనెంబర్ రెవిన్యూ భూములపై జరిగిన పోరాటం గురించి అందరికీ తెలిసిందేనని, ఈ భూములు పాల్వంచ, బూర్గంపాడు, అశ్వాపురం మూడు మండలాల సరిహద్దుల్లో ఉన్నాయి. గత రెండు దశాబ్దాల నుండి పాల్వంచ మండలం తో పాటు సరిహద్దు చుట్టు పక్కల 20 గ్రామాలకు చెందిన ఆదివాసి గిరిజన గిరిజన పేదలు 167 మంది ఈ భూములలో ఉన్న చెట్లు తుప్పలు నరికి భూములను సాగు చేశారు.

సాగు చేసిన భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొనుటకు సారపాక కు చెందిన ఏనుగు వెంకట్ రెడ్డి, గొల్ల మరి రత్నారెడ్డి, సైదులు ఆధ్వర్యంలో స్థానిక ఉప సర్పంచ్ గా ఉన్న కళ్లెం వెంకటరెడ్డిని కలుపుకొని బయట నుండి కొంతమంది రౌడీషీటర్లను గుండాలను తీసుకొని వచ్చి ఆ భూముల్లో సాగులో ఉన్న ఆదివాసి గిరిజనులపై రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గిరిజనేతర పేదలపై దాడి చేసి చీరలు లాగి, జాకెట్లు చి%శీ%చ్చి నానా బీభత్సం సృష్టించారు. అనేకమందికి గాయాలయ్యాయి వారికి నాయకత్వం వహించిన రైతుకూలీ సంఘం నాయకుడు కామ్రేడ్ మోర రవిని హతమార్చాలని ఇనుపరాడ్లు ఇనుప పైపులతో విచక్షణారహితంగా దాడి చేసి చనిపోయాడని చెట్ల పొదల్లో విసిరిసి వెళ్లిపోయారు. సంఘము ప్రజలు వైద్యశాలకు తరలించి బ్రతికించుకున్నారు. అయినా ప్రజలు ఆ భూములను వదిలిపెట్టకుండా సాగులో ఉన్నారు. కొంతకాలం క్రితం ఏనుగు వెంకట్ రెడ్డి సంఘ నాయకులతో మాట్లాడి ప్రజలు సాగుచేసిన భూముల జోలికి రామని ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించి ప్రజలు సాధించుకున్న భూములను క్రమ క్రమంగా ఆక్రమించుకుంటూ రెవెన్యూ రికార్డుల్లో వారి పేర్లు నమోదు చేయించుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. భూములపై సాగులో ఉన్న రెడ్డి గూడెం గ్రామానికి చెందిన గిరిజనేత్ర పేదలు, ఆదివాసి గిరిజనులు వారికి మొదటి నుండి నాయకత్వం వహించిన కామ్రేడ్ మోర రవి పై వారి భూముల్లోకి అక్రమంగా వచ్చి మా భూములు సాగు చేస్తున్నారంటూ పోలీస్ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు. పోలీసులతో తప్పుడు కేసులు పెట్టిస్తూ బెదిరింపులకు గురి చేస్తున్నారు.

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో ఆదివాసీలు గిరిజన గిరిజనేతర పేదలు తమ భూములను సాగు చేసుకుంటున్న క్రమంలో నాలుగు జులై 2025న ఏనుగు వెంకట్ రెడ్డి వదిన సోమ లాలమ్మతో రెడ్డిగూడెం గిరిజనేతర పేదలు సాగు చేసుకుంటున్న భూముల విషయంలో పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీస్ వారు ఆదివాసి గిరిజన ప్రజలను ఒక రోజంతా స్టేషన్ బయట ఉంచి మీకు అక్కడ భూములు ఎక్కడివి మీరు ఆ భూముల్లోకి వెళ్ళవద్దని హెచ్చరించి పంపారు. ఈ సూర్యపేట నుండి వలస వచ్చిన వారికి గతంలో ఘర్షణలు జరిగినప్పుడు ఈ భూమికి సంబంధం లేదు. అప్పటికి వారు వారికి సంబంధించిన భూమిలోనే ఉన్నారు. వారు గేట్టు హద్దులు దాటి భూమి ఆక్రమించడం వల్లనే వారితో సమస్య మొదలైంది. బూర్గంపాడు మండలం సారపాక కు చెందిన ఏనుగు వెంకటరెడ్డి, గొల్లమరి రత్నారెడ్డి సైదులు వీరు రాజశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి కలుపుకొని రెడ్డి గూడెం గ్రామానికి చెందిన వీరికి గులాంగిరి చేసే ఇద్దరిని వెంటబెట్టుకొని గొల్లమారి రత్నారెడ్డి పేర్లతో కంప్లైంట్ చేశారు. ఆ భూములు కొనుక్కున్నామని ఒకసారి, అవి వారి తాతల భూములనీ మరోసారి చెబుతూ 10 సంవత్సరాల క్రితం వారికి పట్టాలు అయ్యాయని భూములు తమకే చెందుతాయని వక్రీకరిస్తూ ఆదివాసి గిరిజనులను నాన్ లోకల్ అంటూ వారి ఫిర్యాదులో పేర్కొన్నారు. 126/150 ,126/151,126/152,126/162,126/11, సర్వే నంబర్లు గల భూములలో నకిలీ మాన్వెల్ పహానీలు చూపిస్తూ మాకు పట్టాలు ఉన్నాయని మాట్లాడుతున్నారు. ఈ నెంబర్లలో రికార్డుల్లో నూకల దామోదర్ రెడ్డి, నూకల సుమిత్రాదేవి లోకేందర్ రెడ్డి పేర్లు ఉన్నాయి. వీరు ఈ ప్రాంతంలో ఎప్పుడు సాగులో ఉన్నట్టు గుర్తింపులో లేదు. రికార్డుల్లో పేర్లు మాత్రమే ఉన్నాయి. మనుషులు ఎవరో కూడా ఎవరికీ తెలియదు. ఇవి చెల్లుబాటులో లేవు. సాగులో ఉన్నది చిన్న సన్న కారు బీద రైతులు 2017-18 ముందు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు వీఆర్వోలు క్రాఫ్ లోన్ల కోసం రైతులకు మ్యానువల్ పహానీలు రాసి ఇచ్చేవారు. అదే అదనుగా రెవిన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శించి భూమి లేని వారికి కూడా మాన్యువల్ పహానిలు రాసి ఇచ్చారు. ఆ సందర్భంలో భూములపై సాగులో ఒకరు ఉంటే నకిలీ పహానియులు బ్యాంకుల్లో పెట్టి లోన్లు పొందినవారు మరికొందరు. భూములు ఒకరివైతే పహానిలు మరొకరి దగ్గర ఇలాంటి అక్రమాల వల్ల జిల్లాలో ఎక్కడ లేని విధంగా పాండురంగాపురం రెవిన్యూ విలేజ్ పరిధిలో భూ సమస్యలు జటిలంగా మారాయన్నారు. వీరు కూడా ఆ కోవకు చెందిన వారే 2018 నుండి మాన్యువల్ పహానిలో ప్రభుత్వం నిలిపివేసింద. ఏనుగు వెంకటరెడ్డి రత్నారెడ్డి తదితరులు భూములు కొన్నామని చెబుతున్నారని, వన్ ఆఫ్ సెవెంటీ చట్టం వచ్చినప్పటినుండి ఏజెన్సీ ప్రాంతంలో భూములు అమ్మటం కొనడం నిషేధించబడిందన్నారు. ఆ రకంగా చూసిన వీరికి ఆ భూములపై ఎలాంటి హక్కు లేదని, అసలు ఇప్పటివరకు పాండురంగాపురం రెవిన్యూ పరిధిలో సాగు చేసుకుంటున్నా గిరిజన రైతులకు కొద్దిమంది మినహా ఎవరికి పట్టాలు లేవు. వారికే లేనప్పుడు సారపాక వారికి సూర్యాపేట ప్రాంతం నుండి వలస వచ్చిన వారికి పట్టాలు ఎవరు ఇచ్చారు. వాటిని వేనక నడిచిన బాగోతం ఏమిటో బయటికి రావాలన్నారు.

నకిలీ పహానిలు చూపిస్తూ పోలీసులకు కంప్లైంట్ చేయగానే పోలీసులు రెవిన్యూ అధికారులకు రిఫర్ చేయాలి, అలా చేయకుండా పోలీస్ వారు ఏజెన్సీ ఆదివాసి చట్టాలను ఏమాత్రం పట్టించుకోకుండా కష్టపడి సాగు చేసుకున్న ఆదివాసులు స్థానికులు కాదని మాట్లాడటం సరికాదన్నారు. భూములకు చుట్టూ సమీపంలో నడిచి వచ్చేంత దూరంలో ఉన్న గ్రామాల ఆదివాసి గిరిజనులు బయటి వ్యక్తులా? లేక ఏజెన్సీలో గిరిజనేతరులైన సారపాక వారు, సూర్యపేట వారు బయట వ్యక్తులా పోలీస్ వారు ఆలోచించాలన్నారు, ఇది ఏమీ పట్టించుకోకుండా పాల్వంచ రూరల్ పోలీస్ వారు తమ భూముల వద్దకు రెండు ట్రాక్టర్లలో వెళుతున్న ఆదివాసి గిరిజనులను మధ్యలోనే, రోడ్డుపై అడ్డగించి ట్రాక్టర్లతో సహా పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి, ఆదివాసీలను మాట్లాడటానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఆ భూముల్లోకి వెళ్ళవద్దని బెదిరించి ఆ భూములు సారపాకకు చెందిన వారివేనని తీర్మానించి తీర్పు ఇచ్చారు. పోలీసులు, రెండు రోజులు పోలీసు వారు పోలీస్ స్టేషన్ వద్ద ఆదివాసి పేదలను పడిగాపులు ఉంచారన్నారు. ఆదివాసీలపై కేసులు బనాయించారన్నారు.

కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ భూముల పై విచారణ జరిపించి ఆదివాసులతో పాటు సాగు చేసుకుంటున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని, అక్రమంగా పహానిలు పొందిన ఏనుగు వెంకట్ రెడ్డి, గొల్ల మరి రత్నారెడ్డి, సైదులు, రాజశేఖర్ రెడ్డి ,లక్ష్మారెడ్డి లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, ఆదివాసీలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయూ న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు బుర్ర ఆనంద్, పల్లెబోయిన స్వామి, తెలంగాణ రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పున్నం చందు, కుంజ వెంకటేశ్వర్లు, తోలెం మమత, కుంజ సోమక్క, సోంది గోపమ్మ, దండి కొమురయ్య, బండ రాంబాబు, కారం భద్రయ్య, కంపేర్ల సూర్యం, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల కొరకు ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,** కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు జికెఓసీ, ఆర్.సి.హెచ్.పి నందు విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన/ మరణించిన ఉద్యోగుల వారసులు 04 (నాలుగు) మందికి జెవిఆర్ ఓసీ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్ వారి కుటుంబ సభ్యుల మరియు సాక్షుల సమక్షంలో నిర్వహించి అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్య పరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జెవిఆర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, డి.జి.యం. (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, జెవిఆర్ ఓసి మేనేజర్ రాజేశ్వర్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు మజ్జి మురళి, కె. దేవదాస్, సంబంధిత క్లర్క్ కొత్తపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -18:** నగరంలోని వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్కులో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభోత్సవం, శంఖుస్థాపన లు చేశారు.

ఇందులో వాకింగ్ ట్రాకులు, సైక్లింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలాలు, థీమాటిక్ గార్డెన్లు, విశ్రాంతి మండపాలు, చైన్ లింక్ ఫెన్సింగ్, కార్తీక వన భోజనం డైనింగ్ హాల్, పార్క్ సందర్శకుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన భోజన హాల్, కమ్యూనిటీ కిచెన్ సమూహ సమావేశాలు, సామాజిక కార్యక్రమాల కోసం నూతనంగా నిర్మించిన వంటగది, అటవీ మంటలు, ఇతర అవసరాల కోసం వినియోగించేందుకు ట్రాక్టర్ విత్ వాటర్ టాంకర్, బ్యాటరీ ద్వారా నడిచే చెత్త తొలగింపు వాహనం, పార్క్ పరిసరాల్లో పరిశుభ్రత కోసం మున్సిపాలిటీ అందించిన ప్రత్యేక వాహనంలు ఉన్నాయి.

ఈ అభివృద్ధి పనులు హరిత నిధి, మున్సిపల్ నిధులతో చేపట్టబడుతున్నాయి.


ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఖమ్మం నగరం నగర హరితవనం అభివృద్ధి, పరిశుభ్రతలో ఆదర్శ నగరంగా ఎదుగుతోందన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నగరాల్లో హరిత వృద్ధి వాతావరణ నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ప్రజారోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రతి మొక్క కూడా భవిష్యత్ తరాలకు ఆశగా నిలుస్తుందన్నారు. 'ఒక మొక్క అమ్మ పేరు మీద' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ తల్లి జ్ఞాపకార్థంగా ఒక మొక్కను నాటాలని, దాన్ని సంరక్షించాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల చురుకైన భాగస్వామ్యం ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేస్తోందని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా "ఒక మొక్క అమ్మ పేరు మీద" అనే అంశంపై భారీ స్థాయిలో వృక్షార్చన కార్యక్రమం నిర్వహించబడింది. మంత్రి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు, ఎఫ్‌డిఓ మంజుల, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**పెబ్బేరు మండలం జూలై/18 (సి కే న్యూస్)...** విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించాలని హెచ్చరించారు. పాఠశాల సమస్యలు తెలుసుకొని స్కూల్ కాంపౌండ్ మరియు వివిధ పనుల కొరకు 5 లక్షల రూపాయలను కేటాయిస్తానన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించాలని, విద్యార్థుల సంఖ్య తగ్గకుండా ఇంకా పెరిగేటట్టు చూడాలని ఉపాధ్యాయులను హెచ్చరించారు.

అనంతరం 10 వ తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పి, వారి మేధా శక్తిని పరీక్షించి, విద్యార్థులకు బహుమతిగా నోట్ పుస్తకాలు అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో డీఈవో, ఎంఈఓ, ఎంఆర్ఓ,ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ మరియు ఆ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జెనీలియా డిసౌజా తన సాంప్రదాయ ర్యాంప్ ప్రదర్శనతో తల తిప్పింది

# వ్యాయామం లేకుండానే వెయిట్ తగ్గిన నటి!



సెలబ్రిటీలు ఫిట్ నెస్ విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉంటారు. ఫిట్ నెస్...రూపాన్ని కోల్పోతే సినిమాలతో మెప్పించే పరిస్థితి ఉండదు. ఈ విషయంలో సెలబ్రిటీలంతా జాగ్రత్తగా మరొకరు ఉండరన్నది అతి శయోక్తి కాదు. ఇలా ఎంత చేసినా ఒక్కోసారి అనుకోని సమస్యలు ఎదురవుతుంటాయి. అయినా ఆ పరిస్థి తుల్లోకి పూర్తి గా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటారు. మహమ్మారి క్యాన్సర్ నే జయించిన సెలబ్రి టీలు ఎంతో మంది. ఈ విషయంలో సెలబ్రిటీలు ఎంతో మందికి ఇన్ స్పేరేషన్ అని చెప్పాలి.

ఈ నేపథ్యంలో మహమ్మారి నుంచి బయడ పడిన సెలబ్రిటీలు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు కూడా చేస్తుంటారు. ఎన్ జీవోలతో కలసి సమాజంలో తమ వంతు బాధ్యతగా పని చేస్తుంటారు. తాజాగా విద్యా బాలన్ కూడా అధిక బరువుతో తానెంత బాధపడిందన్న విషయాన్ని రివీల్ చేసింది. అది బరువు కాదు.. అధిక వాపు తో తీవ్రమైన అనారోగ్య బారి నుంచి తానెలా బయడ పడిందన్నది నలుగురుకి షేర్ చేసింది. కెరీర్ ఆరంభం నుంచే అధిక బరువుతో ఉండేదాన్ని. ఈ క్రమంలో చాలా విమర్శలు ఎదుర్కున్నా. సన్న బటడానికి ఎన్నో ప్రయత్నాలు చేసా. శరీరంలో కొవ్వు పేరుకుపోయిందని చేయాల్సినవన్నీ చేసా. కానీ ఏం లాభం లేదు. కానీ జిమ్ కు వెళ్లడం మానేసిన తర్వాత బరువు తగ్గాను. నా శరీరంలో ఉంది బరువు కాదు. వాపు అని గుర్తించా. దీనికి శాశ్వత పరిష్కారం కోసం ఈ ఏడాది మొదట్లో చెన్నైకి చెందిన %-%అముర' అనే న్యూట్రిషనల్ గ్రూప్‌ను సంప్రదించాను. తను శరీరంలో పేరుకుపోయింది కొవ్వు కాదని, అది కేవలం ఇన్ఫ్లమేషన్( అంటే శరీరంలో ఉండే ఒకరకమైన వాపు) అని తెలిపారు.వారు నాకోసం ఇన్ఫ్లమేషన్‌ను తొలగించే ప్రత్యేకమైన డైట్‌ను సూచిం చారు. అది నాకు మంచి ఫలితా న్నిచ్చింది. చాలా వరకూ బరువు తగ్గిపోయాను. అధిక భారం శరీరానికి చాలా అసౌకర్యానికి గురి చేస్తుంది. ఇప్పుడు ఎంతో విశాలంగా అనిపిస్తుంది. స్నేహితులంతా స్లిమ్ గా ఉన్నావ్ అంటున్నారు. శరీరమంతా ఎంతో తేలికగా ఉంది. కానీ ఆ డైట్ మొదలు పెట్టిన తర్వాత ఎలాంటి వ్యాయామాలు చేయకూడదు అనే కండీషన్ మర్చిపోకూడదు. ఆ డైట్ కి- వ్యాయామానికి సెట్ కాదు. దీంతో జిమ్ మానేసి ఇంట్లో తింటూనే బరువు తగ్గాను%-% అని తెలిపింది.

## మిర్జాపూర్ సినిమాలో బబ్లూ మారుతున్నాడు..!



సూపర్ హిట్ వెబ్ సిరీస్ మిర్జాపూర్ ఫ్యాన్స్ కి రెట్టింపు థ్రిల్ కలిగించే క్రమంలో ఆ సీరీస్ ని ఇప్పుడు సిల్వర్ స్క్రీన్ పై తీసుకొస్తున్నారు. మిర్జాపూర్ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్ ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. లేటెస్ట్ గా ఈ సినిమాలో బబ్లూ పండిట్ పాత్రలో జితేంద్ర కుమార్ ని తీసుకున్నారు. జితేంద్ర కుమార్ ఇప్పటికే పంచాయత్ ఇంకా, కోటా ఫ్యాక్టరీ సీరీస్ అతో పాపులారిటీ తెచ్చుకున్నాడు. పంచాయత్ లో సచివ్ జీగా, కోటా ఫ్యాక్టరీలో జితు భియా పాత్రల్లో జితేంద్ర కుమార్ మెప్పించాడు. ఇక ఇప్పుడు అతను మిర్జాపూర్ సినిమాలో ఛాన్స్ అందుకున్నాడు. పంచాయత్ స్టార్ మిర్జాపూర్ లో ఛాన్స్ అందుకోవడం సినీ ప్రియులను సర్ ప్రైజ్ చేస్తుంది. మిర్జాపూర్ సినిమాలో జితేంద్ర బబ్లూ పండిట్ పాత్రలో నటిస్తున్నారని తెలుస్తుంది.

మిర్జాపూర్ సీరీస్ లో బబ్లూ పండిట్ గా విక్రాంత్ మాస్సే నటించాడు. ఐతే అతను ఇప్పుడు బిజీ యాక్టర్ అయ్యాడు. అతన్ నటించిన ట్వెల్త్ ఫెయిల్, సెక్టార్ 36 సక్సెస్ అవ్వడంతో అతను మిర్జాపూర్ లో నటించే అవకాశం లేదు. అందుకే అతని ప్లేస్ లో బబ్లూ పాత్రకు జితేంద్రని ఎంపిక చేశారు.మిర్జాపూర్ సీరీస్ లో ఇంపార్టెంట్ రోల్ అయిన బబ్లూ రోల్ ఇప్పుడు జితేంద్ర చేతికి వచ్చింది. ఐతే మిర్జాపూర్ సినిమా ఫ్లాష్ బ్యాక్ లో బబ్లూ పండిట్ సీన్స్ ఉంటాయట. మరి ఈ పంచాయత్ నటుడు మిర్జాపూర్ సినిమాకు ఎంతవరకు న్యాయం చేస్తాడన్నది చూడాలి. ఐతే విక్రాంత్ చేయాల్సిన ఈ రోల్ ని జితేంద్ర చేయడం కాస్త డిజప్పాయింట్ అనిపించినా జితేంద్ర కూడా తన నటనతో ఆడియన్స్ ని ఆకట్టుకోవాలని చూస్తున్నాడు. ఓ విధంగా సీరీస్ ని సినిమాగా తీయడమే మిర్జాపూర్ చేస్తున్న కొత్త ప్రయోగం అయితే సీరీస్ లో నటించిన ఒక పాత్రలో సినిమాలో మరొకరిని తీసుకోవడం కూడా కొత్త విషయమని చెప్పొచ్చు.మిర్జాపూర్ సీరీస్ లవర్స్ కి కూడా ఈ మార్పు యాక్సెప్ట్ చేసేలా ఉందని చెప్పొచ్చు. మరి జితేంద్ర కుమార్ మిర్జాపూర్ సినిమాలో ఎలా ఆడియన్స్ ని అలరిసాడు అన్నది చూడాలి. మిర్జాపూర్ సీరీస్ ని సినిమాగా తీసుకు రావాలన్న ఆలోచనతో ఆడియన్స్ ముందుకు తీసుకు రాగా అందుకు వాళ్ల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అందుకే మిర్జాపూర్ సీరీస్ ని చాలా భారీగా తెరకెక్కిస్తున్నారు.

## వీరమల్లు సీక్వెల్ షురూ- షూటింగ్ ఎంత వరకు జరిగిందంటే?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరో 10 రోజుల్లో హరి హర వీర మల్లు సినిమాతో థియేటర్లలో సందడి చేయనున్నారు. జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 24న రిలీజ్ కానుంది. దాదాపు మూడేళ్ల తర్వాత పవన్ సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతుండడంతో పవర్ స్టార్ ఫ్యాన్స్ ఫుల్ జోష్ లో ఉన్నారు. అయితే ఈ సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతోంది.స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ టైటిల్ తో రానున్న తొలి భాగంపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. అదే క్రమంలో అభిమానులు రెండో పార్ట్ పై కూడా చర్చించుకుంటున్నారు.

ఈ నేపథ్యంలోనే హీరోయిన్ నిధి అగర్వాల్ రెండో భాగంపై ఇటీవలే అప్డేట్ ఇచ్చారు. దీంతో అభిమానుల్లో ఓ క్లారిటీ వచ్చింది.అయితే రెండో భాగం షూటింగ్ కూడా ఇప్పటికే ప్రారంభమైందట. 20 నిమిషాల స్క్రీన్ టైమ్ చిత్రీకరణ పూర్తైందట. అలాగే ఇంకా చాలా భాగం షూట్ చేయాల్సి ఉందని చెప్పారు. దీంతో తొలి పార్ట్ ఫలితం ఎలా ఉన్నా, రెండో భాగం కూడా కచ్చితంగా వస్తుందనన్న నమ్మకం ఫ్యాన్స్ లో కలిగింది. ఇక పలుమార్లు వాయిదా పడినా, ఎట్టకేలకు తొలి భాగం షూటింగ్ పూర్తి చేసిన పవన్, సీక్వెల్ కు ఎన్ని రోజులు డేట్స్ కేటాయిస్తారోనని ఆసక్తి నెలకొంది.చాలా కాలం తర్వాత పవన్ కళ్యాణ్ పూర్తి స్థాయి యాక్షన్ అవతార్ లో కనిపించనుండడం అభిమానులకు ఇది ఫుల్ మీల్స్ సినిమా కానుంది. ఇందులో యాక్షన్ సీన్స్ కు ఫ్యాన్స్ బాగా ఎంజాయ్ చేస్తారని తెలుస్తోంది. అలాగే నెగెటివ్ రోల్ లో బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ కనిపించనున్నారు. క్లైమాక్స్ లో ఆయనతో పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్ ఉంటాయట. ఈ సన్నివేశానికి థియేటర్లు దద్దరిల్లాల్సిందేనట.కాగా, బ్యూటీఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్ యువ రాణి పాత్రలో కనిపించనున్నారు. సీనియర్ నటులు తనికెళ్ళ భరణి, నాజర్, సత్యరాజ్, దిలీప్ తహిల్, తదితరులు ఆయా పాత్రల్లో కనిపించనున్నారు. జ్ఞానశేఖర్, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ బాధ్యతలు చూసుకున్నారు. కీరవాణి మ్యూజిక్ అందించారు.



ఎరుపు రంగులో అదితి బుధతోకి స్పైసీ స్టిల్స్